కథ

శివల పద్మ

# ప్రేమతో... అమ్మా నాన్న!

అక్కడి వాతావరణం నిశ్శబ్దంగానూ, గంభీరంగానూ ఉంది. సుధాకర్, గాయత్రిల కొడుకు కిరణ్ ముఖం సీరియస్‌గా చేసుకుని సోఫాలో కూర్చున్నాడు.

సుధాకర్ ఒక అయోమయ స్థితిలో ఉన్నాడు.

గాయత్రి తదేకంగా కొడుకు వైపు చూస్తోంది.

ఆ ఇంటి రెండో బిడ్డ, చిన్నది అయిన దివ్య బేలగా భయంగా వారు ముగ్గురి వైపు చూస్తోంది.

దాదాపు గంట నుంచి వారి మధ్య వాగ్వాదం నడుస్తోంది. విషయం- కొడుకు ప్రేమ వివాహం!

"నీకేం చెప్పాలో నాకర్థం కావడం లేదురా కిరణ్! నువ్వసలు రెండో ఆలోచన నీ మనస్సులోనికి రానివ్వడం లేదు" నిట్టూర్చి అన్నాడు సుధాకర్.

"రెండో ఆలోచన దేనికి నాన్నా! నా నిర్ణయం పట్ల నాకు స్పష్టత ఉంది. నేను తీసుకుంటున్న నిర్ణయం నా జీవితానికి సంబంధించినది. మంచైనా చెడైనా అనుభవించేది నేను. దీన్లో తప్పేముంది? పెద్దలుగా మీరే మారాలి. చిన్నవాళ్ల ఇష్టాలనూ కోరికలనూ అర్థం చేసుకోవాలి. వారికి కావల్సిన స్వేచ్ఛను వారికివ్వాలి"

ఇటీవలే వచ్చిన సినిమాలో డైలాగులను అన్నయ్య అప్పచెప్తుంటే నోరెళ్లబెట్టి వింటోంది దివ్య.

"అసలు చిన్ననాటి నుంచి నా విషయంలో అన్నీ మీ ఇష్టాలే నెరవేర్చుకున్నారు గానీ ఒక్కనాడైనా... ఒక్కనాడైనా నా మనస్సులో ఏముందో తెలుసుకొన్నారా? కాటన్ షర్టు అడిగితే పోలియెస్టర్ షర్టు కొన్నారు. సైకిల్ కావాలని అడిగితే స్కూటర్ కొన్నారు. గవర్నమెంట్ స్కూల్లో చదువుతానంటే కాదని పొలం అమ్మి మరీ కార్పొరేట్ స్కూల్లో చేర్పించారు. నాకు చారు అన్నం నచ్చుతుందంటే వినకుండా పాలు, పెరుగు, పళ్లూ తినిపించారు. ప్రతీ చోటా రాజీపడ్డాను. నా బాధని మౌనంగా దిగమ్రింగుకున్నాను. మీ కోసమే బ్రతికాను. ఇక నా వల్ల కాదు నాన్నా! ఇకనైనా నన్ను అర్థం చేసుకోండి"

గాయత్రికి అరికాళ్ల క్రింద సన్నగా మంట ప్రారంభం అయింది! "ఇంతకీ ఇప్పుడు నువ్వేమంటావు?" సహనంగానే అడిగింది.

"నేనా అమ్మాయినే చేసుకుంటాను"

ముందుకి వంగి ఏదో అనబోతున్న సుధాకర్‌ని ఆపింది గాయత్రి.

"సరే... మాకభ్యంతరం లేదు. మీ స్వేచ్ఛకి మేము అడ్డు రాదల్చుకోలేదు. మరి... కేవలం జెటాఫ్ క్యూరియాసిటీ అడుగుతున్నాను. నీకా డిగ్రీ కూడా కంప్లీట్ అవ్వలేదు. మరి ఏం తిని బ్రతుకుతారు?"

అయోమయంగా చూశాడు కిరణ్.

"ఏం తిని బ్రతకడం ఏమిటి? ఇప్పుడు బ్రతకడం లేదూ!"

"అదెలా కుదుర్తుంది? ఇప్పుడేమో నువ్వు బందిఖానాలో ఉన్నావు. రేపు నీకు స్వేచ్ఛ దొరుకుతుంది. అలాంటప్పుడు మీ ఇద్దరూ చేయి చేయి పట్టుకుని స్వేచ్ఛగా విశాల ప్రపంచంలోకి అడుగుపెట్టి స్వేచ్ఛగా నడుచుకుంటూ వెళ్లి ఒక అందమైన ప్రపంచంలో స్వేచ్ఛగా జీవించాలి కదా!"

కిరణ్‌కి ఏమనాలో తోచలేదు.

"అవునా కాదా? పైగా అవసరం పడితే హోటల్లో కాఫీ కప్పులు కడిగైనా ప్రేయసిని పోషించాలి కదా! అది కదా.. నిజమైన ప్రేమంటే?"

"కనుక ఇవన్నీ నువ్వు ముందే ఆలోచించుకొని సిద్ధంగా ఉన్నావనే నా నమ్మకం. మరి ఎప్పుడు బయల్దేరుతున్నావు?"

కిరణ్ దిక్కుతోచని వాడిలా తండ్రివైపు చూశాడు.

సుధాకర్ బ్లాంక్‌గా కొడుకు వైపు చూశాడు.

కిరణ్‌కి ఉక్రోషం వచ్చింది.

"అంటే కొడుకు తనకి నచ్చిన అమ్మాయిని చేసుకుంటే ఇంట్లోంచి వెళ్లిపోవాలా? కన్నవారిగా అలాగేనా మీ బాధ్యత నిర్వర్తించేది?" కోపంగా అడిగాడు.

"పద్దెనిమిదేళ్లు నిండితే మా నిర్ణయాలు మాకు తీసుకునే హక్కుంది అని చాటుకుంటున్నారుగా. మరి పద్దెనిమిదేళ్లు నిండితే మీ కాళ్ల మీద మీకు నిలబడాల్సిన బాధ్యత లేదా? అక్కడ తండ్రి ఆస్తితో మీకేం సంబంధం? పాతికేళ్లు వచ్చేవరకూ మిమ్మల్ని పోషించాలి. కానీ పద్దెనిమిదేళ్ల తర్వాత మీ విషయాల్లో జోక్యం చేసుకోకూడదు. మీ నిర్ణయాలకు మేం తలవంచాలి. అంతే కదూ?" గాయత్రి విసురుగా లేచి అలమరలో ఉన్న డైరీలో నుంచి నాలుగు ఫోటోలు తీసి టీపాయ్ మీదకి గిరాటేసింది.

"పద్దెనిమిదేళ్లకి మీరు మేజర్లు- మీ జీవితానికి సరిపడా అన్ని నిర్ణయాలు తీసుకునే విజ్ఞత మీకొచ్చేస్తుంది కనుక కన్నవారికి కూడా మీరు జవాబుదారీ కాదు అని ఘనత వహించిన లా మీకిచ్చిన స్వేచ్ఛను ఉపయోగించుకుని నువ్వొక నిర్ణయం తీసుకున్నావే- దాని తాలూకు ఫలితం ఇది! నువ్వు 'మనసారా' ప్రేమించిన ఆ పిల్ల ఆ తండ్రికి మూడో కూతురు. చిన్ననాటి నుంచి స్వేచ్ఛ అలవాటై చదువు అబ్బలేదు. వచ్చిన ప్రతీ సినిమా చూస్తూ అందుబాటులో ఉన్న ప్రతి మగపిల్లాడికి వలవేసి తన తండ్రి తీర్చలేని ఖరీదైన కోరికలు ఆ మగపిల్లల ద్వారా తీర్చుకుంటుంది. శీలం పట్ల ఆ అమ్మాయికి ఉన్న విలువ ఏమిటో ఆ ఫోటోలు చూస్తే అర్థం అవుతుంది. ఈ పిల్ల ప్రవర్తనతో ఆ తండ్రీ విసిగిపోయాడు. తను ఇంట్లో ఉంటే ఆఖరు పిల్లకి కూడా పెళ్లి కాదని తనని హాస్టల్‌కి పంపించేశాడు. హాస్టల్‌లో తనతో ఉండే పిల్లలు కూడా ఈ అమ్మాయి గురించి మంచిగా చెప్పలేకపోయారు...ఇదీ నీ సెలక్షన్. వ్యక్తుల పట్ల నీ జడ్జిమెంట్...దీనికి మేం తలవంచాలి. ఈ వంశంలోకి ఈ పిల్లని తెచ్చి కోడలి అధికారం ఇచ్చి తరువాతి తరాన్ని ఆ పిల్ల చేతిలో పెట్టాలి. అప్పటిగ్గానీ మా జన్మ ధన్యం అవ్వదు" వ్యంగ్యంగా అంది గాయత్రి.

ఆ ఫోటోలు చూసిన కిరణ్ ముఖం కత్తివేటుకు నెత్తురు చుక్క లేకుండా పాలిపోయింది! షాక్ తిన్నవాడిలా ఉండిపోయి ఆనక నెమ్మదిగా ఆ ఫోటోలు చేతిలోకి తీసుకున్నాడు. తాను చూస్తున్నది నమ్మలేనట్లుగా మారుతున్నాయి అతడి ముఖ కవళికలు.

అందులో కొన్ని ఫోటోలు ఒక అబ్బాయితో ఉన్నవైతే మరికొన్ని ఏదో సినిమా ఛాన్స్ కోసం తీసిన అర్ధ నగ్న ఫోటోలు!


"నువ్వు ఇష్టపడ్డావు అనగానే అనుమానం వచ్చినా అమ్మాయి, కుటుంబం బాగుంటే చేసుకుంటే మాత్రం తప్పేంటి అన్న ఆలోచనతో ఆ ఇంటికి వెళ్లిన మాకు ఎదురైన అనుభవం ఇది! ఇది మీ పద్దెనిమిదేళ్ల పరిజ్ఞానం! ఆ వయసుకి మీరు పొందే విజ్ఞత! ప్రతీ చోటా ఆడపిల్లలందరూ ఇలాగే ఉంటారని నేను చెప్పడం లేదు. మన ఇంట్లోనూ ఓ ఆడపిల్ల ఉంది...నేను చెప్పాలనుకుంటున్నది ఒకటే. పద్దెనిమిదేళ్ల వయస్సు శారీరక పెరుగుదలకే తప్ప మానసిక పరిణతి వచ్చే వయస్సు కాదు. మానసిక పరిణతి అనేది వయస్సుతో రాదు. నేర్చుకోవడంతోనూ, అనుభవాలతోను వస్తుంది. తల్లి

దండ్రుల చాటున పెరిగే పిల్లలకి అది ఇంకా ఆలస్యంగా వస్తుంది. నేడు వస్తున్న బుద్ధి తక్కువ సినిమాలు చూసి మీరేదో మీ స్వేచ్ఛను పోగొట్టుకుంటున్నారని బాధ పడితే అది కేవలం మీ మూర్ఖత్వం తప్ప ఇంకేమీ కాదు...మీ విజ్ఞతను ఉపయోగించి మీరు తెలుసుకోవలసింది ఏమిటంటే తల్లితండ్రులకి పిల్లలు శత్రువులు కారు. భారతీయ సంస్కృతిలో పెరుగుతూ పాశ్చాత్య సంస్కృతిని ఆరాధించే మీరు రెండు దేశాల జీవన విధానాలనూ అధ్యయనం చేయాల్సి ఉంది”

అప్పటికి గాయత్రి గొంతులో ఆవేశం, కోపం తగ్గి శాంతం చోటుచేసుకుంది.

“కన్నందుకు పెంచడం మీ బాధ్యత. కానీ మా స్వేచ్ఛకు అడ్డు వచ్చే హక్కు మీకు లేదు అంటూ కన్నవారి మీద తిరుగుబాటు చేసే మీకు అసలు పిల్లల్ని పెంచేందుకు కన్నవారు ఎంత స్ట్రగుల్ అవుతారో కాస్తంతయినా తెలుసా? తమ చేతుల్లోకి వచ్చిన తమ ప్రతిరూపాలను చూసుకోగానే తమని తాము పూర్తిగా విస్మరించి ఆ పిల్లల కోసమే బ్రతుకుతారు ఇక్కడి తల్లిదండ్రులు. తమ కోరికలు, సరదాలు చంపుకుంటున్న వారి కోరికలు తీర్చడంలోనే తమ ఆనందాన్ని చూసుకుంటారు. కన్నకూతురు కొత్త గౌను కావాలని అడిగితే ఆ సమయానికి చేతిలో డబ్బులు లేకపోతే ఆ తండ్రి పడే వేదన ఏమిటో మీలాంటి వారికి మిమ్మల్ని తప్పుదోవ పట్టించే ఈ స్వేచ్ఛావాదులకి అర్థం అవుతుందా?

అహర్నిశలూ తల్లిదండ్రులు కోరుకునేది పిల్లల సుఖాన్నే తప్ప మరొకటి కాదు. ఎందుకంటే వారికి వేరే ప్రపంచం ఇంకేదీ లేదు. నిజానికి నేడు మీరు స్వేచ్ఛ కోసం అలమటించేంత రిజిడ్‌గా ఏ తల్లిదండ్రులూ లేరు. తొంభై శాతం తల్లితండ్రులే పిల్లల దగ్గర రాజీ పడుతున్నారు. దానికి తార్కాణం-నేను ప్రతి ఇంట్లోనూ ఒక ప్రేమ జంట ఉండడం” సుధాకర్ కొనసాగించాడు.



“అంతేకాదు నేటి యువతరం అర్థం చేసుకోవలసిన మరో ముఖ్య విషయం-పెళ్లిళ్లల్లో వంశం చూడాలి. వంశ చరిత్ర తెలుసుకోవాలి. రాబోయే వ్యక్తి మీద ఈ వంశం ఆధారపడి ఉంటుంది. అంతేకాదు-అవతలి వారి వంశంలో ఉండే మంచి చెడూ రెండూ ఆ రాబోయే వ్యక్తితో వస్తాయి. ఇది చాదస్తం కాదు. సైంటిఫిక్. ఒక వంశంలో ఒక జన్యువులో వచ్చే లోపాలు ఆరోగ్య సమస్యలు ఈ వంశానికి కూడా సంక్రమిస్తాయి. కనుకనే అన్నీ సరిచూసుకుని ఇంటికి కోడలిని తెచ్చుకునేవారు. కానీ నేడు మీరు ప్రేమ పేరుతో ఎవరెవరినో తెచ్చి కుటుంబంలో కలుపుతున్నారు. మీరు చూసేది అందం, చదువు, సంపాదన! దాన్ని దాటదు మీ దృష్టి.

అందుకనే నేడు కుటుంబాల్లో కారెక్టర్‌కి సంబంధించిన సమస్యలు, ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలు అనేకం చోటు చేసుకొని కుటుంబాల్ని గందరగోళం చేస్తున్నాయి. దాని తాలూకు ఫలితాలు మనమూ మన తరువాతి తరాల వారు కూడా అనుభవించాలి. ప్రేమ అనేది మీ ఒక్కరికి సంబంధించినది. కానీ పెళ్లి అనేది ఆ కుటుంబానికి, వంశానికి సంబంధించినది. అంత పెద్ద నిర్ణయం తీసుకునేటప్పుడు మీరు పెద్దవారిని ఏమాత్రం పరిగణనలోకి తీసుకుంటున్నారు? పట్టుమని మీ ముత్తాత పేరు కూడా తెలియని పరిస్థితిలో ఉన్న మీరు మీ వంశం గురించి ఏం ఆలోచిస్తారు? రెండు తరాల వెనక్కి వెళితే అసలు మీ కుటుంబంలో ఎవరున్నారో మీకు తెలుసా? వారేం చేసేవారో మీకు తెలుసా? మీ రక్తంలో కలిసి ప్రవహించేది ఎవరి రక్తమో మీకు తెలుసా? మీ ప్రవర్తనకి- ఆలోచనలకి - అలవాట్లకీ అన్నిటికీ అదే కారణమని మీకు తెలుసా?


మీకున్న అవగాహన, జ్ఞానమూ, తెలివి అన్నీ కూడా ఒకే విషయం చుట్టూ తిరుగుతాయి. అది డబ్బు సంపాదన! కాదా? పెళ్లి, దాని వెనుక ఉన్న కమిట్‌మెంట్, బాధ్యతలు- ఆ బంధం ఇచ్చే నైతిక బలం- వీటి

గురించి మీకేమైనా తెలుసా? సాక్షాత్తు శ్రీ మహావిష్ణు అవతారమైన శ్రీరాముడి పెళ్లికే జనకుడు, దశరథుడూ ఎదురెదురుగా కూర్చుని తమ గురువుల సమక్షంలో తమ వంశక్రమాన్ని ఒకరికొకరు చెప్పుకున్నారు. తమ వంశంలో ముప్పై నాల్గవ వాడైన దశర థుడు ముప్పై మూడు తరాల గురించి వివ రించాడు. అలాగే ఇరవై మూడవ వాడైన జన కుడు ఇరవై రెండు మంది పూర్వీకుల గురించి వివరణ ఇచ్చాడు!"

దివ్య ఆసక్తిగా వింటోంది తండ్రి మాట లను.

కిరణ్ షాక్ నుంచి ఇంకా తేరుకోలేకపో తున్నా తండ్రి మాటల్లోని లాజిక్ అర్థం అవు తోంది.

"కిరణ్! మీకున్న చదువుని కేవలం డబ్బు సంపాద నకి మాత్రమే వాడకండి. ఆ చదువు ఇచ్చే వివేకంతో విషయాలను అనలైజ్ చేయడానికి ప్రయత్నిం చండి...తల్లితండ్రుల మీద నమ్మకం ఉంచడం చేతగాని తనంగా చూపిస్తున్న సినిమాల దుష్ప్రభావం మొన్న మనమంతా చూసిన సినిమా నీకు బాగానే గుర్తుండి ఉంటుంది....




తనని గారాబంగా పెంచిన తండ్రికి తనకెలాంటి వాడిని భర్తగా తేవాలో తెలుసు అనే నమ్మకంతో ఆ కూతురు 'నాకు మీ వివరాలన్నీ మా నాన్న ద్వారా తెలి శాయి' అంటే ఆ మాట హీరోకి చాలా మూర్ఖంగా అని పించింది.

తెలివితక్కువతనంగా చేతకానితనంగా అనిపిం చింది. అంటే పిల్లలకి కన్నవారి పట్ల నమ్మకం ఉండడం అనేది ఫూలిష్‌నెస్‌లా కనిపించింది ఆ డైరక్టర్‌కి! ఏం చెప్పాలి?

మీ ఇష్టాలకి, అభిరుచులకి, కోరికలకి తగిన ట్లుగా తల్లిదండ్రులు మారుతున్నారు తప్ప యువతగా పెద్దతరం కోసం మీరేం మారారో ఒకసారి ఆలోచించండి. వారి కోసం మీరేం చేస్తు న్నారో ఆలోచించండి. ఈ ఆలోచన మీలో ఎప్పుడైనా ఒక్కసారైనా వచ్చిందా?

చివరగా మేము చెప్పేది ఒక్కటే కిరణ్! నీకు తల్లిదండ్రుల మీద నమ్మకం ఉంటే వారు ఆలోచించేది నీ సుఖం గురించే అని నువ్వనుకుంటే కొంచెం మా ఆలోచనలని ఎకామడేట్ చేయగల సహనం నీకుంటేనే నువ్విక్కడ ఉండు. లేకపోతే స్వేచ్ఛగా నీ దారిన నువ్వు పోవచ్చు. మాకెలాంటి అభ్యంతరం లేదు.

పిల్లలు స్వతంత్రులయ్యే వరకూ తల్లి దండ్రులు పోషిస్తారు. తమకు జన్మనిచ్చినం దుకు తాము నిలదొక్కుకునే దాకా చేయూ తనిచ్చినందుకు వృద్ధాప్యంలో వారి బాధ్యత పిల్లలు తీసుకుంటారు. ఇది ఈ దేశం సంస్కృతి. తల్లిదం డ్రులతో హక్కుల కోసం పోరాడడం, వారి మీద హక్కుల సంఘాలకి చట్టానికి కంప్లయింట్ చేయడం, వారి నుంచి తమను కాపాడమని పరాయివారిని కోరడం... ఇవన్నీ ఇక్కడ అసంబద్ధంగా ఉంటాయి. ఆ సంస్కృతి నీడ కూడా నా ఇంటి మీద, నా కుటుంబం మీద పడడానికి వీల్లేదు. నిర్ణయం నీది" గాయత్రి లేచి లోపలకు వెళ్లిపోయింది.

సుధాకర్ కొడుకు దగ్గరగా వెళ్లి అతడి తల మీద చేయి వేశాడు.

"నువ్వంటే మాకు కోపం లేదురా. మా ప్రపంచం ఏమిటి, మా ప్రాణాలు ఎలా ఉంటాయి అని ఎవరైనా అడిగితే మీ ఇద్దరినే చూపిస్తాం. ఇంతకన్నా ఏం చెప్పాలి? అమ్మని తప్పుగా అర్థం చేసుకోకు"

ఒంటరిగా మిగిలిన కిరణ్ ఆలోచనలో పడ్డాడు.

○

## బాబోయ్ సమీరా

వార్తల్లోకెక్కాలంటే సంచలన వ్యాఖ్యలు చేస్తే సరి! ఇటీవల సమీరా రెడ్డి కూడా ఇలాగే ఓ స్టేట్‌మెంటిచ్చింది. అది ప్రీ మారిటల్ సెక్స్ గురించి. 'ఆ మనిషిని గనక మనం పూర్తిగా నమ్మదగ్గవాడు అని భావిస్తే పెళ్లికి ముందు సెక్స్‌లో పాల్గొనాలని ఓ అమ్మాయికి గనక అనిపిస్తే అందులో ఎలాంటి తప్పు లేదు' అంటూ సింపుల్‌గా చెప్పేసింది సమీర. సమీర అక్కలు సుషమ, మేఘన ఇంటర్నేషనల్ మోడల్స్‌గానే కాకుండా, సంఘసేవిక లుగా బోల్డు పేరు తెచ్చుకుంటున్నారు. అలాంటి వారి సోదరి అయిన సమీర ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సంచలనం కాక మరేమిటి?


కథా నిలయం శ్రీకాకుళం